# సకల దుఃఖాలు నశింప చేయునది శ్రీ శమీ వృక్షం

## శ్రీ విజయ దశమి – శ్రీ మహా దశమి

### శ్రీ శమీ వృక్ష పూజ

శ్రీ కృష్ణ జన్మాష్టమికి – మనం పారిజాత వృక్షం గురించి చెప్పుకున్నాము. ఈ శరన్నవరాత్రికి – వృక్షము – శ్రీ శమీ వృక్షము. ఈ వృక్షము, సర్వ అభీష్టములు నేరవేర్చునది. సమస్త దేవీ దేవతలకు నివాసమని భారతీయ శాస్త్రాలు, ఈ వృక్ష రాజమును పూజించినవి.

శ్రీ శమీ వృక్ష ప్రార్థన:

ఓం శమీ శమ యతే పాపం,
శమీ మమ శత్రు నాశినీ,
అర్జునస్య ధనుర్దారీ,
శ్రీ రామస్య ప్రియ దర్శినీ ||

శమీ వృక్షము – సామాన్యమైనది కానే కాదు. ఒక్క మాటలో చెప్పాలంటే, శ్రీ శివ శక్త్యైక్య రూపిణి. అనగా సాక్షాత్తు ఆది శక్తి అయిన దేవీ స్వరూపము ఈ వృక్షము.

అర్జునుడు ఇష్ట సిద్ధి కోసం గంధ మాదన పర్వతాలలో ఈశ్వరుని కోసం ఘోర తపస్సు ఆచరించాడు; ఆ తపస్సును పరీక్షించి, తృప్తి నొంది పరమేశ్వరుడు, అర్జునుని కోరిక కొరకు, శ్రీ శివ పాశు పతాస్త్రం

ప్రసాదించారు. దీనిని పొందిన తరువాత, అర్జునుడు, పాండవులు కలసి విరాట్ నగరమునకు, అజ్ఞాత వాసమునకు వెళ్ళుటకు ముందు, ఊరి బయట పోలి మేర లో నున్న ఒక శమీ వృక్షములో తమ ఆయుధాలను ఆ వృక్షం కొమ్మలలో దాచి, తిరిగి సం|| తర్వాత క్షేమంగా తమకు ఇవ్వమని, అంతవరకు రక్షించమని, ఆ వృక్ష మాతను ప్రార్థించారు. అ వృక్షం సాక్షాత్ దేవీ అగ్ని శక్తి కనుకనే "శ్రీ మహాదేవుని ప్రసాదమైన పాశుపతాస్త్రమును సంవత్సరం పాటు తన యందు ధరించి, భరించినది; అదే ఇక ఏ సామాన్య వృక్షమైనా, ఆ ఆయుధ శక్తిని భరింప జాలక భస్మమయ్యేది.

## అసలు ఈ శమీ వృక్షంలో ఏమి ఉన్నది?

శ్రీ దేవీ దుర్గా స్వరూపం దాల్చినది: ఈ దుర్గా స్వరూపం లో ఎన్నో దుర్గా రూపాలు దాగి ఉన్నవి.

1. జల దుర్గ
2. స్థల దుర్గ
3. అగ్ని దుర్గ
4. మహా దుర్గ
5. వైష్ణవీ దుర్గ
6. కనక దుర్గ
7. శాంత దుర్గ
8. అష్టాదశ భుజ దుర్గ
9. వన దుర్గ

ఇలాగ దుర్గా దేవీ రూపాలు, కొన్ని వందల రూపాలున్నవి. అందులో అగ్ని దుర్గ అయిన శ్రీ వన దుర్గే శ్రీ శమీ వృక్షంలో ఉన్న దుర్గా శక్తి.

## సకల దుఃఖాలు నశింప చేయునది – శ్రీ శమీ వృక్షం

శమీ వృక్షాన్ని ఎవరు పూజిస్తారో; ఎవరు శుక్రవారం, శని వారం ఈ వృక్షం చుట్టు ప్రదక్షిణలు చేయుదురో, 'మానసిక వత్తిడి' మానసికంగా క్రుంగిపోవుటం, దిగులు, వేదన, దుఃఖం ఇవి వారిని దరి చేరవు. ఏ శారీరక అనారోగ్యాలు వారి శరీరంలో ప్రవేశింపలేవు. ఎలా అంటే లైటనింగ్స్ ఎక్కువుగా ఉన్న సమయంలో, ఆ లైటనింగ్స్ కొన్ని వృక్షాలను తాకి, ఆ వృక్షాన్ని, దాని ప్రక్కన ఉన్న అరణ్యం అంతా దగ్ధం చేసి వేస్తాయి. అయితే, శమీ వృక్షాన్ని మాత్రం, లైటనింగ్స్ స్పర్శించలేవు. అంత శక్తివంతమైన ఆరా ఆ వృక్షం చుట్టూ ఉంటూ లైటనింగ్స్ ని ఎర్త్ చేసి వేస్తుంది. ఈ వృక్షం చుట్టూ ప్రదక్షిణం అంటే ఈ ఆరా సర్కిల్ లోకి వెళ్ళటమే. మానవ శరీరం, అద్భుతంగా హీల్ అవుతుంది. మానసిక వత్తిడి, ఆందోళన ఇవన్నీ తగ్గిపోతాయి.

ఈ వృక్షం నుంచి ప్రసరించే గాలి మహా శక్తి వంతమైనది. "సర్వ చర్మ రోగాలను నశింప చేస్తుంది.

## "ఆయుర్వేదంలో తెల్ల మచ్చల వ్యాధికి శమీ వృక్షం":

ఈ వృక్షం గురించి ఆయుర్వేదంలో, బాగా 10 సం|| దాటిన వృక్షం కాండంలోనో లేక బాగా ముదిరిన కోమ్మలనో తీసుకుని, పైన చెక్కి వేస్తే, లోపల "ఛేవ" అనగా అమిత గట్టి ఉడ్ ఉంటుంది. దీనిని 1 బిందె నీటిలో వేసి, నాన బెట్టాలి. తెల్ల మచ్చలు వచ్చిన వారు, ఈ నీటి తోనే వంటలన్నీ చేసుకొని తినాలి. వేరే నీరు వాడ కూడదు. ఈ నీరే త్రాగుటకు ఉపయోగించాలి. ఇలా చేయటం వలన ఈ చేవ నానిన జలం రక్తంలో ఉన్న, దోషాలు తొలగించి, క్రమంగ, క్రమంగా తెల్ల మచ్చలు తొలగి పోయేలా

చేస్తుంది. తెల్ల మచ్చలు ప్రారంభంలో అయితే, 1 సం|| లేదా 2 సం|| సమయం లో తప్పక నయమవుతుంది. శరీరమంతా పూర్తిగ తెల్లగ ఎక్కువ మచ్చలుంటే మానుటకు, చాలా సం|| దీర్ఘ కాలం పట్టవచ్చు. రక్తం లోని మాలిన్యాలను, ఆ వ్యాధి లక్షణాలు, హరించే శక్తి ఈ చేవ నాన బెట్టిన 'నీటికి' ఉన్నదని ఆయుర్వేదం చెప్తుంది.

ప్రాచీన కాలంలో ఉన్న ఆది వాసీ కేంద్రాలలోనూ దేవాలయాలలోను ఈ వృక్షాలను, దర్శించే అవకాశం ఇప్పటికీ ఉన్నది. ఈ వృక్షాన్ని శ్రీ దుర్గా దేవిగా భావించి పూజిస్తారు.శమీ వృక్షం బాగ ఎత్తుగ పెరుగుతుంది. బాగా విస్తరిస్తుంది. అలా విస్తరించిన వృక్షం క్రిందకి వెళ్తే, నీడ బాగ దట్టంగా ఆవరించి ఉంటుంది.అనగా ఈ శమీ వృక్ష శుభకర 'తరువు' (వృక్షం) పగటిని సైతం రాత్రి వలే చేస్తుంది.

## శ్రీ శమీ వృక్షం – ఆది పరాశక్తి:

ఈ శమీ వృక్షం ఆది పరా శక్తి అంశ అయిన "వన దుర్గ" గ కొలువ బడు చున్నది. శ్రీ శమీ వృక్ష శిరో భాగం చూస్తే, అది ఒక పడగ విప్పి భయంకరంగా ఉన్న (భుజంగం) మహా సర్ప రూపం వలె గోచరిస్తుంది. ఈ వృక్షం, బ్రహ్మ, విష్ణు, మొ|| దేవతల చేత ప్రకాశించే, మహా వృక్షము.

ఈ వృక్షాన్ని డాకినీ మొదలగు, గుణాల చేత సంరక్షించ బడుచుంటుంది. ఈ వృక్షం లో జగదంబ మహా మాయా సంపద నిండి ఉన్నది.

## భారత దేశం వృక్షాలను పూజిస్తారని – నవ్వుతుంటారు.

అవును. దీనిని చాలా మంది హేళన చేస్తుంటారు.కానీ భారతీయ ఋషులు వృక్షా రాధకులు. ప్రకృతి ఆరాధకులు. ఏ ఆలయం లేని గ్రామం సాధారణంగా ఉండదు ఈ దేశంలో. ఒక వేళ అలా ఆలయం లేని గ్రామాల్లో, మారు మూల కొండ ప్రాంతాలు, అతి తక్కువ జనాభా గల గ్రామాల్లో సైతం, పూజలు, మ్రొక్కులు, పొంగలి వండి నైవేద్యాలు, ముడుపులు అన్నీ వృక్షాలకే జరుగుతాయి. ఇలా చెట్లకు, పుట్టలకు చేసే పూజల వెనక ఏముంది??

వీటి వెనక – భారతీయ సనాతన ధర్మ అనంత తత్త్వ మున్నది. ఈ సకలము నందు ఉన్నది . 'కేవలం పరబ్రహ్మమే'! కదిలేది-కదలనిది, (యానిమేట్స్ – in యానిమేట్స్) ప్రతి గరిక పోచ నుండి, నదులు, సముద్రాలు, పర్వతాలు, జీవ రాశులు, వృక్షాలు,మానవులు అన్నింటి లో, పువ్వులో మకరందం ఎంత రహస్యంగా దాగి ఉందో , ఈ సకలము నందూ అలాగే కేవలం దైవం మాత్రమే ఉన్నదని 'ఈ అనంత తత్త్వం ప్రధాన సందేశము.

పాండవులు జమ్మి చెట్టు (శమీ వృక్షం మీదే ఎందుకు, తమ ఆయుధాలు దాచారు). తమ ఆయుధాలు ఏ లైటనింగ్స్ తగలకుండా క్షేమంగా ఉంటాయని, వారికి 5 వేల సం|| క్రితమే తెలుసు. అని స్పష్టమవుతుంది. పాండవులు ఇలా వేడుకున్నారు. ఓ వన దుర్గా శమీ వృక్ష దేవీ, నీవు సాక్షాత్ అగ్ని రూపిణివి. ఎవరయినా నీ ఈ వృక్షమును సమీపిస్తే, మా ఆయుధములు వారి కళ్ళకు, పెద్ద సర్పముల వలె విష సర్పముల వలె, గోచరిస్తున్నట్లు చేయుము తల్లీ! అని ప్రార్థించారు. భీమ సేనుడు ఇలా ప్రార్థించారు. 'దేవీ, దుర్గే, నా కోప ప్రవృత్తి ని బాగా

తగ్గించమ్మా అజ్ఞాత వాస కాలంలో అని వేడు కున్నాడు. జగదంబే దుర్గే, అసలు, నరులు ఎవరూ నీ వృక్ష చ్ఛాయలకే రాకుండా, నిగ్రహించుము దేవీ: అని ఆ దేవి ని ఎంతో వేడుకొని వెళ్లి పోయారు.

## నవరాత్రులలో – విజయ దశమి – శ్రీ శమీ పూజ:

నవరాత్రులలో చివరి దినము, అపరాజితా దేవి దినం విజయ ముహూర్తంలో, విజయ దశమి నాడు శ్రీ శమీ వృక్షాన్ని పూజించి, దాని క్రింద రాలి పడి ఉన్న ఆకులు తెచ్చి, తమకు అత్యంత ప్రియమైన వారికిస్తారు. ఈ ఆకులు ఎవరు పొందితే, వారికీ ధనం బాగా కలసి వస్తుందని నమ్మకం. భారత దేశపు ఆలయాలలో పైన రాతి బండల పలకల పైన అనేక శాసనాలు చెక్క బడి ఉంటాయి.

శ్రీ దుర్గా దేవి తన దృష్టితో, శత్రువులను క్షోభ పెడ్తుంది; లోకాలను కాపాడుతుంది. ఆ దేవికి – 8 దృష్టుల (విజన్) పేర్లు మన దేశంలో, ఒక్కొక్క నగరానికి పెట్టబడింది.

శ్రీ దుర్గా దేవి –

1. వ చూపు దృష్టి పేరు – “విశాల” (తల్లి చూపులు చాలా విశాలంగా ఉన్నవి)
2. వ చూపు – కల్యాణి
3. వ చూపు – అయోధ్య
4. వ చూపు – ధార
5. వ చూపు – మధుర

6. వ చూపు – భోగవతి

7. వ చూపు – అవంతి

8. వ చూపు – విజయ

ఇలాగ దేవి యొక్క ఒక్కొక్క దృష్టికి, ఒక్కొక్క నామం. ఆ నామాలే, రాజ్యాలుగ వెలసినవి.

విజయ వాడలో కొన్ని శాసనాలున్నవి. ఆ శాసనాలలో, దేవీ యొక్క – 8 వ (చూపు) దృష్టే కనక దుర్గ నామంతో విజయ వాడలో, అనగా ఇంద్రకీలాద్రి పర్వతం పై వెలసి, భక్తులను కాపాడుతుందని, ఈ శాసనాలలో వ్రాయబడి ఉన్నది.

**నవరాత్రులలో – అగ్ని దేవతా స్వరూపమైన శ్రీ శమీ పూజ చాలా మహిమాన్వితమైనది.**

ఎంతో కష్టపడి తపస్సు చేసి, మనో నిగ్రహం పొంది సాధించే శక్తి – ఒక విజయ దశమి సాయంకాలం 'విజయ ముహూర్తంలో శమీ వృక్ష ఆరాధనలో' శారీరం తేజోవంతం, శక్తి వంతం అవుతున్నది. కొన్ని వృక్షాలు కేవలం వృక్షాలు కాదు. దేవతా మూర్తులుగ కొలువ బడుతున్నవి.

**దేవతలుగా కొలువ బడే వృక్ష రాజాలు:**

1. రావి – శ్రీ మహా విష్ణువుగా

2. వేప – శ్రీ మహా లక్ష్మిగా

3. మర్రి – శ్రీ మహా దేవునిగా

4. శమీ – శ్రీ దుర్గా దేవిగా ఇలాగ ఊరి బయట

5. తులసీ, బిల్వ, జువ్వి, అత్తి వేయబడిన ఈ వృక్షాలే, దేవతలుగా ఆరాధింప బడుతారు. ఇలా శ్రీ శమీ వృక్ష పూజ సర్వ శ్రేష్టమైనది.